- భారతీయ సంస్థలకు లంచాలు.. అమెరికా జరిమానా
- భారతీయులకు రష్యా ఆఫర్.. వీసా లేకున్నా ఎంట్రీ
- నెహ్రూ రాసిన లేఖలు తిరిగి ఇవ్వాలన్న పీఎంఎంఎల్
- యాచకులకు డబ్బులిస్తే జైలుకే.. ఇండోర్‌లో చట్టం
- హర్యానాలో రైతుల ట్రాక్టర్ మార్చ్

......లోపలి పేజీల్లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 17.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 172 || వెల (Price) రూ.6.50 | విదియ

మంగళవారం, సూర్యోదయం: 6-39, సూర్యాస్తమయం: 5-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 10-57 వరకు. నక్షత్రం: పునర్వసు రాత్రి 12-44 వరకు. వర్జ్యం: పగలు 12-59 నుంచి పగలు 2-33 వరకు. రాహుకాలం: పగలు 2-58 నుంచి సాయంత్రం 4-21 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-53 నుంచి ఉదయం 9-37 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-54 నుంచి రాత్రి 11-46 వరకు. అమృతకాలం: రాత్రి 10-22 నుంచి రాత్రి 11-56 వరకు.


## కేసీఆర్ కరెంటు మిరుమిట్లు




కోతల దశ నుంచి అన్నిరంగాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా

దేశంలోనే తొలిసారి సాగుకు నిరంతరాయ ఉచిత కరెంటు

కాంగ్రెస్ అబద్ధపు ప్రచారానికి దిమ్మతిరిగే సమాధానం

# కాంగ్రెస్ కట్టుకథల చీకట్లు!

ఆర్బీఐ ముద్ర


## వెలుగుల ప్రస్థానాన్ని ఎలుగెత్తి చాటిన రిజర్వ్‌బ్యాంక్ నివేదిక

- పదేండ్లలోనే విద్యుత్తు తేజంతో విరాజిల్లిన తెలంగాణ
- తలసరి వినియోగం, స్థాపిత విద్యుత్తు సామర్థ్యం రెట్టింపు
- పవర్ హాలిడేలు పోయి.. పరిశ్రమలకు నిరంతర విద్యుత్తు
- యాదాద్రి థర్మల్‌తో వెలుగులు.. సర్‌ప్లస్ దిశగా అడుగులు
- ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, జనరేటర్ల అవసరం రానివ్వని పాలన
- చార్జీలు పెంచలేదు.. సాగుకు స్మార్ట్ మీటర్లు పెట్టనివ్వలేదు
- కేసీఆర్ విద్యుత్తు విజయాలకు ఆర్బీఐ హ్యాండ్‌బుక్ కితాబు
- కాంగ్రెస్ ఏడాది పాలనలో కరెంటు కథ మళ్లీ మొదటికి!
- విద్యుత్తు కోతలు తీవ్రతరం.. సాకులతో సర్కారు కాలక్షేపం

ఆరు దశాబ్దాల కాంగ్రెస్ ఏలుబడిలో తెలంగాణ 'గుడ్డిదీపం'గా మారిపోయింది. కరెంటు కోతలు, అర్ధరాత్రి చేన్లకాడ జాగారాలు, పవర్‌హాలిడేలు! కరెంటు తీగలు బట్టలారేసుకునేలా దయనీయ స్థితి! తెలంగాణ వస్తే కరెంటు ఉండదు. రాష్ట్రం చీకటి గుయ్యారమైపోతదన్న సమైక్య పాలకుల గూబ గుయ్యుమనేలా పదేండ్లలోనే కోటి వెలుగుల తెలంగాణను కేసీఆర్‌ను సృష్టించారు. రెప్పపాటు కూడా కరెంటుపోని స్థితికి రాష్ట్రాన్ని చేర్చారు.

> కండ్లుండీ నిజాన్ని చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నేతలు వ్యవహరించారు. దీపం కిందున్న చీకటిని భూతద్దంలో చూపించి సాగించిన అబద్ధాల ప్రచారాన్ని ఆర్బీఐ తాజా నివేదిక బద్దలుకొట్టింది. పదేండ్ల వెలుగుల ప్రస్థానాన్ని, కేసీఆర్ ప్రయత్నాన్ని ఎలుగెత్తి చాటింది.

కానీ.. ఇప్పుడేమైంది? కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఏడాదిలోనే కరెంటు కథ మళ్లీ మొదటికి వచ్చింది. › 2



# లగచర్లపై సభలో లడాయి

బీఆర్ఎస్ నిరసనతో దద్దరిల్లిన అసెంబ్లీ, మండలి

రైతుకు బేడీలు వేసిన ఘటనపై ఎమ్మెల్యేల ఆగ్రహం

అక్రమ కేసులపై ఆందోళన.. సభలో చర్చకు పట్టు

వాయిదా తీర్మానాన్ని తిరస్కరించిన శాసనసభాపతి

ప్లకార్డులు లాక్కోవాలంటూ మార్షల్స్‌కు ఆదేశాలు

పోడియంలోకి వెళ్లి బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు

శాసనమండలిలోనూ లగచర్ల ఘటనపై ఆందోళన

నిరసనల మధ్యే ఉభయసభలు నేటికి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ) : లగచర్లలో పోలీసుల దౌర్జన్యకాండ, గిరిజన రైతులపై థర్డ్ డిగ్రీ, రైతుకు బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ సభ్యులు చేసిన ఆందోళనలతో ఉభయ సభలు దద్దరిల్లాయి. బాధిత రైతులకు న్యాయం జరిగేదాకా కాంగ్రెస్ సర్కార్‌ను వదిలేది లేదని గులాబీ పార్టీ హెచ్చరించింది. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభ సమావేశం కాగానే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక బిల్లుపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు ముందుగా లగచర్ల గిరిజన రైతులపై పోలీసులు సాగించిన దమనకాండపై చర్చించేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ లగచర్ల రైతులపై పోలీసు దౌర్జన్యకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఆమోదించి చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్లలో ఫార్మా పేరిట ప్రభుత్వ నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక గిరిజన రైతులపై సర్కార్ నిర్బంధకాండ, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం, నెల రోజులుగా వారిని జైళ్లలో బంధించిన అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' 'నహీచలేగా నహీచలేగా.. తానాషాహీ నహీచలేగా' › 3వ పేజీలో



### అంబేద్కర్ విగ్రహాలకు నేడు వినతులు

రైతులపై థర్డ్ డిగ్రీని నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపు › 3

### తెలంగాణ నీ జాగీరా రేవంత్?

- ఈ నియంత పోకడెందుకు?..రైతులు జైల్లో ఉన్నా పట్టించుకోవా?
- సభలో చర్చించడానికి ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకేమున్నది?
- శాసనసభ కొనసాగినన్ని రోజులు ముఖ్యమంత్రి తీరును ఎండగడుతం
- వందసార్లు ఢిల్లీకిపోయి వంద పైసలన్నా తెచ్చిండ్రా?: కేటీఆర్ ఆగ్రహం › 3

- ప్రశ్నపత్రమా.. ప్రశంసాపత్రమా?

# గ్రూప్-2లో బాబు భజన!

తెలంగాణ పోరాటాన్ని చెరిపేసేలా ప్రశ్నలు

గ్రూప్-2 ఉద్యమ చరిత్ర ప్రశ్నపత్రంపై సర్వత్రా విమర్శలు

రాష్ట్రోద్యమ చరిత్రను కాదని, ద్రోహుల చరిత్రకు పెద్దపీట

తెలుగుదేశం, ఆంధ్రా ఆనవాళ్లను నిక్షిప్తం చేసే యత్నం

టీడీపీ, తెలంగాణ వ్యతిరేకులను ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు

టీజీపీఎస్సీనా, టీడీపీఎస్సీనా?.. తెలంగాణవాదుల ఫైర్

సీఎం స్వామిభక్తిని చాటుకున్నాడంటూ మండిపాటు

హైదరాబాద్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఉద్యమం ఆధునిక ప్రపంచంలోనే ఒక జాతి సలిపిన మహోన్నత పోరాటం. ప్రజాస్వామ్యబద్ధంగా సాధించిన అద్భుత విజయం. అరవై ఏండ్లుగా తెలంగాణ వనరులను, జలాలు, నిధులను దోపిడీ చేసిన వలస పెట్టుబడిదారీ వ్యవస్థను, వలస పెత్తందారీతనం మెడలు వంచి సాధించిన అద్భుత విజయం. ఎన్నో వేదికలు, మరెన్నో పోరాట రూపాలను, ఇంకెన్నో ఉద్యమ పాఠాలను నేర్పిన సందర్భం. ఇదీ తెలంగాణ ఉద్యమ చరిత్ర. సాధించిన ఘనత. ఎక్కడైనా సరే చరిత్ర నిర్మాతలను తలుస్తారు. పోరాట యోధులను కొలుస్తారు. పోరాట ఘట్టాలను మననం చేసుకుంటారు. ముందు తరాలకు ఆ పోరాట గాథలను పాఠాలుగా చెప్తారు. కానీ, పోరాటాన్ని నిర్వీర్యం చేసే శక్తులను లేశమాత్రమైన స్మరించరు. వారి పేర్లను ఉచ్ఛరించడాన్ని సహించరు. కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అందుకు › 12వ పేజీలో





### మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు

25తో ముగియనున్న ఎగ్జామ్స్

ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్

షెడ్యూల్ విడుదల › 12

### రేవంత్ సహా నిందితులందరూ రావాల్సిందే

ఓటుకు నోటు కేసులో ఈడీ కోర్టు ఆదేశం › 3

తదుపరి విచారణ జనవరి 10కి వాయిదా

## భద్రాద్రి రామయ్యకు ఆంధ్రా నెయ్యి!

- మొన్నటివరకు కరీంనగర్ డెయిరీకి కాంట్రాక్టు
- తాజాగా పశ్చిమ గోదావరి జిల్లా సంస్థకు..!
- నిబంధనలు అతిక్రమించి టెండర్ ఖరారు
- కాంట్రాక్టు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఆలయ ఈవోపై చర్యలకు ఆదేశాలు జారీ

భద్రాచలం, డిసెంబర్ 16: భద్రాద్రి రామయ్య ఆలయంలో భక్తులకు అందించే లడ్డూను ప్రభుత్వరంగ సంస్థల నుంచి సేకరించిన నెయ్యితోనే తయారు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను ఆలయ అధికారులు బేఖాతరు చేశారు. గత పదేండ్ల నుంచి నెయ్యి సరఫరా చేస్తున్న ప్రైవేటు సంస్థను కాదని, ప్రభుత్వ సంస్థ నుంచి సేకరించాలన్న అధికారిక ఉత్తర్వులనూ కాదని పక్క రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేటు సంస్థకు కాంట్రాక్టు అప్పగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల తిరుమల తిరుపతి లడ్డూకు సరఫరా అవుతున్న నెయ్యిలో జంతువుల కొవ్వును గుర్తించినట్టు › 8వ పేజీలో

# మంత్రుల కోసం కొత్త మంచాలు?

సీఎం పర్యటన సిత్రాలు



వేములవాడలో సీఎం, మంత్రుల పర్యటన సందర్భంగా అధికారులు ఆగమేఘాలపై కొనుగోలు చేసిన కొత్త బెడ్

2 గంటల పగటిపూట పర్యటన కోసం కొనుగోలు

వాష్‌బేసిన్ నుంచి బెడ్‌షీట్స్ వరకు మార్చేశారు

తీగ లాగినకొద్దీ కదులుతున్న వేములవాడ డొంక

సంచలనం రేపిన 'నమస్తే తెలంగాణ' కథనాలు

'ప్లేటు భోజనం 32వేలు?'.. నెట్టింట వైరల్

దేవాలయ అధికారుల నుంచి అస్పష్ట వివరణ

కరీంనగర్, డిసెంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/వేములవాడ: 'ప్లేట్ భోజనం రూ.32 వేలు?' శీర్షికన ఈ నెల 16న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వ్యవహారంలో తీగ లాగితే డొంకంతా కదులుతున్నది. ప్లేటు భోజనానికి రూ.32వేలు ఖర్చయినట్టు › 8వ పేజీలో





ఆజంజాహి మిల్లు కార్మిక సంఘ భవనాన్ని జేసీబీతో నేలమట్టం చేస్తున్న ప్రైవేటు వ్యక్తులు. అదే స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ భూమిపూజకు హాజరైన కాంగ్రెస్ నేత కొండా మురళి

## ఆజంజాహి కార్మిక భవన్ కబ్జా

వరంగల్‌లోని 75 ఏండ్ల నిషాన్ నేలమట్టం

కాటన్ మిల్లు ఆనవాళ్లు పూర్తిగా కనుమరుగు

ప్రైవేట్ వ్యక్తులకు అండగా మంత్రి భర్త

కాంప్లెక్స్ నిర్మాణానికి దగ్గరుండి భూమిపూజ

నాడు కార్మికులదేనని.. ఇప్పుడు ప్రైవేటుకు!

ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మిక సంఘం

వరంగల్, డిసెంబరు 16(నమస్తే తెలంగాణ ప్రతినిధి): అధికార పార్టీ నేతల అండదండలతో వరంగల్ నగరంలోని 75 ఏండ్ల నిషాన్ కనుమరుగైంది. ఆజంజాహి మిల్లు కార్మిక సంఘం భవనం నేలమట్టమైంది. మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచిన › 8వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 87

ఫారం దగ్గర లైవ్ బర్డ్ కిలో 101

డ్రస్డ్ స్కిన్‌తో కిలో 178

రిటైల్ లైవ్ బర్డ్ కిలో 123

స్కిన్‌లెస్ కిలో 203

Conditions Apply




### 'భూకంప' బాంబు!

సిరియాపై ఇజ్రాయెల్ భీకర దాడి › 7

టార్టస్‌లో భూ ప్రకంపనలు.. రిక్టర్ స్కేలుపై 3.0గా తీవ్రత

### గురుకులంలో ఎలుకల కలకలం › 12

కీసరలో విద్యార్థినులను కరిచిన ఎలుకలు

దవాఖానలో ఐదుగురు బాలికలకు చికిత్స

ప్రచారం ఆపి పిల్లల్ని పట్టించుకోండి: హరీశ్

తాండూరు ఫుడ్‌పాయిజన్ ఘటనలో

దవాఖాన నుంచి తొమ్మిదిమంది డిశ్చార్జి

విద్యార్థుల్ని ఇంటికి తీసుకెళ్తున్న పేరెంట్స్



తాండూరు గురుకులం నుంచి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తున్న తల్లిదండ్రులు



### పార్లమెంటుకు జమిలి బిల్లు నేడే › 7

లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న కేంద్ర మంత్రి మేఘ్వాల్

సంప్రదింపుల కోసం ఉభయసభల ఉమ్మడి కమిటీకి!